بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

## Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 10.03.2017 (Telugu)

**వాఖిఫీనె నౌ అధికాధికముగా జామిఅ అహ్మదియ్యలో విద్యాభ్యాసం కొరకు రావలెను. బాల్యము నుండే అబ్బాయిలకు తల్లిదండ్రులు ఇటువైపు శ్రద్ధ కలిగించి, జామిఅ అహ్మదియ్యలో ప్రవేశము పొందు ఆసక్తి కలిగేలా వారిని తీర్చిదిద్దవలెను.**

**వారు గుర్తుంచుకోవలసిన మొదటి విషయమేమనగా వ్యవస్థానుసారము వారిపై ఎవరిని నియమించినా అతని విధేయత వహించవలెను, జమాఅత్‌లో ఆందోళన ఏర్పడకుండా యుండుటకు ఆదర్శవంతమైన విధేయతను చూపవలెను.**

**మురబ్బీల గౌరవ, మర్యాదలను కాపాడాలని నేను సదర్లు, అమీర్లకు సూచించుచున్నాను. గౌరవ, మర్యాద, సహాయము, సలహాతో మురబ్బీతో అందరి కంటే ఎక్కువ సదర్ జమాఅత్, అమీర్ జమాఅత్ పని చేయవలెను. సదర్ గాని, అమీర్ గాని సకల అధికారములు తమ చేతిలో యుంచుకొని తమ ఇష్టానుసరాము పని చేయుటకు ప్రయత్నించకూడదు. మురబ్బీలు కూడ తమ అభిప్రాయమే సరైనదని అమలు చేయుటకు లేదా చేయించుటకు ప్రయత్నించకుండా సహాయమందించవలెను.**

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 10.03.2017 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడు ప్రపంచములోని అనేక దేశములలో జామిఅ అహ్మదియ్య ఏర్పాటైనది. అక్కడి నుండి మురబ్బీలు (శిక్షకులు,ప్రచారకులు) తమ విద్యాభ్యాసం ముగించుకొని సేవలందించుటకు వచ్చారు, వచ్చుచున్నారు. కొద్ది రోజుల క్రితం జామిఅ అహ్మదియ్య కెనడా, ఇంగ్లాండ్ జామిఆలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల సంయుక్త స్నాతకోత్సవం యుండెను. వీరు షాహిద్ పట్టా పొంది తమను తాము మురబ్బీగా సేవకు అంకితం చేస్తారు. వీరిలో అధికులు లేదా అందరికందరు వక్ఫె నౌ ఉద్యమములో పాల్గొన్నవారే. ప్రాపంచిక తళుకు బెళుకు, ఆడంబరము శిఖరస్థాయికి చేరిన పశ్చిమ దేశములలో నివసించుచు తమను తాము అంకితం చేసి అల్లాహ్ తఆలా మత సైనికులలో చేరుటకు తమను ప్రవేశపెట్టుట నిశ్చయముగా వారి అదృష్టమే. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చు విషయమును బహిర్గతము చేయుటయే. ఇది అల్లాహ్ తఆలా అనుగ్రహము లేనిదే సాధ్యము కాదని గుర్తుంచుకోవలెను. అందుకే దీనిని అల్లాహ్ తఆలా అనుగ్రహమునకు కారణమని భావించవలెను. అతని ఆస్థానములో సాష్టాంగము చేయుచు అతని శుభమును సదా అన్వేషించుచుండవలెను. మురబ్బీలు, ముబల్లిఘ్‌ల అవసరమున్నదని, ఈ అవసరము పెరగడమే కాదు పెరిగినదని నేను స్నాతకోత్సవంలో చెప్పాను. వాఖిఫీనె నౌ అధికాధికముగా జామిఅ అహ్మదియ్యలో విద్యాభ్యాసం కొరకు రావలెను. బాల్యము నుండే అబ్బాయిలకు తల్లిదండ్రులు ఇటువైపు శ్రద్ధ కలిగించి, జామిఅ అహ్మదియ్యలో ప్రవేశము పొందు ఆసక్తి కలిగేలా వారిని తీర్చిదిద్దవలెను.

జామిఆలలో ప్రవేశించుటకు వాఖిఫీనె నౌ అబ్బాయిలు ప్రయత్నించవలెను. ఇందుకు వారి తల్లిదండ్రులు సిద్ధము చేయవలెను. సేవలందించుచున్న మురబ్బీల మెదడులలో కొన్ని ప్రశ్నలు తలెత్తును. వాటిని వారు ప్రస్తావిస్తారు కూడ లేదా అడుగుతారు. వాటిని కూడ నేను ప్రస్తావించదలచితిని. మా కార్యములలో సదర్ జమాఅత్ ఎంత వరకు జోక్యము చేసుకోవచ్చును, మా పరిధులు ఏమిటి ? వారి పరిధులు ఏమిటని మురబ్బీలు ప్రశ్నిస్తారు. ఒక విషయమును సంస్కరణ కొరకు మురబ్బీ మెరుగైనదిగా భావించి, దానిని జమాఅత్‌లో జారీ చేయుటకు ప్రయత్నించును. కాని ఇలా చేయుట మంచిది కాదని సదర్ జమాఅత్ అనును. వారు గుర్తుంచుకోవలసిన మొదటి విషయమేమనగా వ్యవస్థానుసారము వారిపై ఎవరిని నియమించినా అతని విధేయత వహించవలెను, జమాఅత్‌లో

ఆందోళన ఏర్పడకుండా యుండుటకు విధేయతను ఆదర్శముగా చూపవలెను. ఏదైనా అన్యాయము జరిగినచో తమ జాతీయ అమీర్, సదర్‌కు లేదా కేంద్రమునకు చెప్పవలెను. నాకు కూడ వ్రాయవచ్చును. మురబ్బీల గౌరవ, మర్యాదలను కాపాడాలని నేను సదర్లు, అమీర్లకు సూచించుచున్నాను. గౌరవ, మర్యాద, సహాయము, సలహాతో మురబ్బీతో అందరి కంటే ఎక్కువ సదర్ జమాఅత్, అమీర్ జమాఅత్ పని చేయవలెను. సదర్ గాని, అమీర్ గాని సకల అధికారములు తమ చేతిలో యుంచుకొని తమ ఇష్టానుసారము పని చేయుటకు ప్రయత్నించకూడదు. మురబ్బీలు కూడ తమ అభిప్రాయమే సరైనదని అమలు చేయుటకు లేదా చేయించుటకు ప్రయత్నించకుండా సహాయమందించవలెను. జమాఅత్ సభ్యుల బోధన, సంస్కరణ, జమాఅత్ వ్యవస్థ గౌరవమును ఏర్పాటు చేయుట, ఖిలాఫత్‌తో సబంధము ఏర్పాటు చేయుట, దైవ ఏకత్వమును ఏర్పాటు చేయుట, ఇస్లాం నిజమైన బోధనను ప్రపంచములో వ్యాపింపజేయుట అను ఒకే ఉద్దేశము మనది. ఇందులో పరిధులు, అధికారముల ప్రశ్న ఎలా తలెత్తును. పరస్పరం ఒక్కటై పని చేయవలెను. దీని గురించి అల్లాహ్ తఆలా ఈ ప్రాథమిక ఆదేశమును గుర్తుంచుకోవలెను. --- అనగా పుణ్యము, దైవభీతిగల కార్యములలో పరస్పరం ఒకరు మరొకరికి సహకరించుకొనుము. ఏ స్థాయిలో కూడ జమాఅత్ సేవ చేయు అవకాశము లభించినచో దానిని గొప్ప సత్కార్యముగా భావించవలెను. సేవ చేయుటకు దైవభీతి కూడ చాలా అవసరమే. దైవబీతితోనే జమాఅత్ ఆమోదిత సేవ చేయుటకు అవకాశము లభించును. అల్లాహ్ తఆలా భీతిని దృష్టిలో వుంచుకొని అతని ప్రీతిని పొందుటకే ఈ పని గలదు. ఎక్కడైనా సదర్ లేదా పదవిదారులు లేదా మురబ్బీల మధ్య సంబంధములలో తగ్గుదల లేదా చిన్న ఫిర్యాదు ఏర్పడినా అక్కడ షైతాన్ ప్రవేశించుటకు ప్రయత్నించునని కొన్ని సార్లు అనుభవమైనది. తద్వారా పుణ్యము, దైవభీతి పునాదులు పెకిలిపోవును. మీతో సదర్ జమాఅత్ మంచిగా వ్యవహరించలేదని కొందరు సానుభూతులై మురబ్బీతో అందురు. మరి కొందరు సానుభూతులై మీతో మురబ్బీ మంచిగా వ్యవహరించలేదని సదర్ జమాఅత్‌తో అందురు. ఫలితముగా ప్రజలలో వ్యాకులత ఏర్పడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ఒకరు మరొకరికి నష్టము కలిగించేవారు, నలుగురు కలిసి కూర్చున్న చోట ఒకరు తమ నిరుపేద సోదరుని గురించి చాడీలు చెప్పుచు ఫిర్యాదులు చేయుచున్నచో జమాఅత్ అనబడలేరు. ఇలా కానేకాకూడదు. కలిసినప్పుడు శక్తి రావలెను. శక్తి ఏర్పడుటకు ఏకమై, ఒక్కరిగా మారుము. ఇందులో ప్రేమానురాగము, శుభములు కలుగుటకు శక్తి ఏర్పడి, ఐక్యత ఏర్పడుటకు ప్రయత్నించుము. ఇంకను ఇట్లనిరి. ప్రవర్తనల శక్తులను విశాలము చేయవలెను. అందరితో ప్రేమ, క్షమాపణ, అనురాగముతో వ్యవహరించినప్పుడు ఇది సాధ్యగమగును. సమస్త అలవాట్లపై కరుణ, క్షమించుటకు ప్రాధాన్యతనివ్వవలెను.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. జమాఅత్ పదవిదారులు, సదర్ లేదా అమీర్, మురబ్బీల మధ్య లేదా జమాఅత్‌లో విభేదాలు అధికమైనవని దీని అర్థము కానేకాదు. సదర్, అమీర్, మురబ్బీల కార్యము చాలా విశాలమైనది, ఒక ముఖ్యమైన ఉద్దేశము మనముందున్నదని మాత్రమే నేను వివరంగా ఈ విషయములను తెలిపాను. అనుకోకుండా పరస్పరం ఏదైనా విభేదము ఏర్పడినచో సత్వరమే పరిష్కారము కావలెను. ఎందుకనగా పరస్పర విభేదము తమ మధ్య యుండకుండా కొన్ని సార్లు జమాఅత్ సభ్యులపై కూడా ప్రభావము చూపునని అనుభవమైనది. షైతాన్ ఇందులో అక్రమ లాభము పొందును. జమాఅత్ విద్యా, ఆధ్యాత్మిక, వ్యవస్థపరమైన ఏ బాధ్యత తమపై మోపబడినదో దానిని ఇద్దరు కలిసి నిర్వహించవలెనను గొప్ప ఉద్దేశమును గుర్తుంచుకోవలెను. పరస్పరం ఐక్యతతో పని చేసినప్పుడే నిజమైన ఫలితములను పొందవచ్చునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా స్పష్టముగా తెలిపారు. రెండు చేతులు కలిపి చేయవలసిన పని ఒక్క చేతితో పూర్తి కాలేదు, రెండు కాళ్లు కలిసి ఏ దారిని దాటగలవో దానిని ఒంటి కాలితో దాటలేరని వారు స్పష్టముగా తెలిపారు.

సదర్ గాని, అమీర్ గాని సకల అధికారములు తమ చేతిలో యుంచుకొని తమ ఇష్టానుసరాము పని చేయుటకు ప్రయత్నించకూడదు. మురబ్బీలు కూడ తమ అభిప్రాయమే సరైనదని అమలు చేయుటకు లేదా చేయించుటకు ప్రయత్నించకుండా సహాయమందించవలెను. ఎందుకనగా జమాఅత్ సంస్కరణ బాధ్యత మురబ్బీపై

గలదు. నేను చెప్పినట్లు అతని ధార్మిక విద్య కూడ ఎక్కువ గలదు లేదా యుండవలెను. ధార్మిక విద్యను పెంచుకొంటూ యుండవలెను. ఆధ్యాత్మికతను పెంచుకొనుటకు ప్రయత్నించవలెను కూడ. అందుకే అతని దైవభీతి ప్రామాణికము సాధారణ వ్యక్తుల కంటే ఎక్కువ యుండవలెను. ఈ విషయమును మురబ్బీలు అర్థము చేసుకున్నప్పుడు, దాని ప్రకారము అమలు చేసినప్పుడు పదవిదారులు, జమాఅత్ సభ్యులలో స్వచ్ఛందంగానే మురబ్బీల స్థాయి ఏర్పడును. నిర్వహన నాయకునిగా జమాఅత్ ఏర్పాట్లు, నిర్వహనను సరిగ్గా నడిపించు బాధ్యత అతనిదే. ఈ పనిలో వర్తమాన ఖలీఫా అతన్ని తన ప్రతినిధిగా చేసెను. ఇదే విధముగా జమాఅత్ ధార్మిక, ఆధ్యాత్మికత మెరుగు, ప్రగతి, ఇందుకు సాధ్యమైన మార్గములను వినియోగించు బాధ్యత మురబ్బీలది. ఈ విషయములలో వారు వర్తమాన ఖలీఫా ప్రతినిధులు. కనుక అమీర్లు, సదర్లు, మురబ్బీల మధ్య సమన్వయం యుండవలెను. ఒక ప్రణాలిక ప్రకారము పని చేయవలెను. అప్పుడే జమాఅత్‌ను వారు నిర్వహనపరంగా దృఢపరచగలరు. ఆధ్యాత్మిక, విద్యా ప్రామాణికములో కూడ అభివృద్ధి చెందువారగుదురు.

ముబల్లిఘీన్లు మాత్రమే కాదు జీవిత సమర్పితులందరి గౌరవము, మర్యాదను తమ హృదయములో కల్పించుకొనుట, జమాఅత్ సభ్యుల హృదయములో ఏర్పాటు చేయుట సదర్, అమీర్, మొత్తం పదవిదారుల బాధ్యత అని నేనింతకు ముందు కూడ సంక్షిప్తముగా తెలిపాను. వారిని గౌరవించుట, వారికి గౌరవము కల్పించుట మీ కర్తవ్యము. తద్వారా మురబ్బి, ముబల్లిఘ్, జీవిత సమర్పితుని స్థాయి ప్రాముఖ్యత స్పష్టమగును. అప్పుడు అధికాధికముగా నవయువకులు జమాఅత్ సేవకు తమను తాము సమర్పింతురు. నవయువకులైన సమర్పితులు సంపూర్ణ రీతిలో తమను తాము సమర్పించుటకు బాహ్య ప్రేరణ కూడ అవసరముండును. ప్రపంచము మీ స్థాయిని గుర్తించినా గుర్తించకున్నా, సదర్, అమీర్ లేదా పదవిదారులు మిమ్ములను గైరవించినా గౌరవించకపోయినా మీరు త్యాగము చేస్తామని అల్లాహ్ తఆలాతో చేసిన ప్రతిజ్ఞనను సదుద్ధేశముతో నిర్వర్తించుచుండుమని నేను వాఖిఫీనె నౌ నవయువకులకు చెప్పదలచతిని. మురబ్బి అయినప్పుడు ప్రతి విషయములో అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లవలెను. ప్రజల వ్యవహారమును పట్టించుకోకూడదు. ఇబ్బందులు తెలెత్తినా దాసులకు ఫిర్యాదు చేసే బదులు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లవలెను. పదవిదారుడు జమాఅత్ కొరకు ప్రయోజనము కలిగించనిచో ఇటువంటి పదవిదారునితో విముక్తి కల్పించమని అల్లాహ్ తఆలాతో దుఆ చేయవలెను. జమాఅత్ సభ్యుల గృహములలో పదవిదారుల గురించి ప్రతికూల మాటలు మాట్లాడుకోవద్దని మనము ఆశించుచున్నందున సదర్లు, అమీర్లు, పదవిదారుల గృహములలో కూడ ఒకరికి వ్యతిరేకంగా లేదా పరస్పరం విరుద్ధముగా మాట్లాడుకోవద్దని, ఈ విషయమును గట్టిగా పాటించాలని నేను పదవిదారులకు, మురబ్బీలకు ఇరువురికి చెప్పదలచితిని. అనుకూల విషయములు నిస్సందేహముగా మాట్లాడుకోవచ్చును. మురబ్బీల సంతానములో, పదవిదారుల సంతానములో కూడ జమాఅత్ వ్యవస్థ, జీవిత సమర్పితుల, ఏదేని విధానములో జమాఅత్ సేవ చేయువారి గౌరవము ఏర్పడును. పదవిదారులు ప్రత్యేకంగా సదర్లు, అమీర్లు కూడ జమాఅత్ సభ్యుల పట్ల ఎల్లప్పుడు ప్రేమ, ఆప్యాయత రెక్కలను తెరిచి పరచవలెను. మేము సురక్షిత రెక్కల నీడన యున్నామని తమ జమాఅత్‌లోని ప్రతి సభ్యుడు భావించవలెను. ప్రతి ఒక్కరితో సదా వినయము, చిరునవ్వుతో మాట్లాడుము. కార్యాలయ కుర్చి తమలో గర్వమును కాక వినయమును కల్పించవలెను. ప్రతి పదవిదారుని, మురబ్బి తలుపు ఎల్లప్పుడు ప్రతి వ్యక్తి కొరకు తెరచియుండవలెను. సమస్యలను త్వర త్వరగా ముగించవలెను. తాత్సారం చేయకూడదు.

జమాఅత్ పదవి ఎలాంటి గొప్పదనమును సృష్టించుటకు కాదని వినయమును పెంచుటకని పదవిదారులు సదా గుర్తుంచుకోవలెను. కనుక ప్రతి నిర్ణయము, ప్రతి పనిని అల్లాహ్ తఆలా భయమును హృదయములో యుంచుకొని, అతి వినయము, న్యాయముతో నిర్ణయించుటకు ప్రయత్నించవలెను. పదవిదారులు, అధికారులను ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరించిన విషయమును గుర్తుంచుకొన్నచో నిశ్చయముగా పని ప్రామాణికము, న్యాయ ఆశయములలో ఎంతో పెరుగుదల వచ్చే అవకాశమున్నది. ఒక సందర్భమున ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఎవరిని ప్రజలకు పర్యవేక్షకునిగా, బాధ్యునిగా చేయునో

అతడు పర్యవేక్షణలో, తమ నిధులను నిర్వర్తించుటలో, వారికి మేలు కలిగించుటలో నిర్లక్ష్యము వహించినచో అతను మరణించిన తరువాత అల్లాహ్ తఆలా అతని పట్ల స్వర్గమును నిషేధించును. ఇదెంత గట్టి హెచ్చరికో గమనించండి. మానవునికి వణుకు పుట్టించును. అల్లాహ్ తఆలా పట్ల, ప్రళయ దినము పట్ల నమ్మకమున్నచో ప్రతి పదవిదారుడు ఎంతో భయముతో పని చేయును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంకను ఇట్లనిరి. న్యాయముతో నిర్ణయించు అధికారి ప్రళయ దినమున అల్లాహ్ తఆలాకు అందరికంటే ఎక్కువ ప్రీతిపాత్రుడగును. క్రూరుడైన అధికారి అందరి కంటే ఎక్కువ ద్వేషించబడును. కనుక తమ బాధ్యతలను అతి జాగ్రత్తగా నిర్వర్తించుటకు ప్రయత్నించవలెను. అప్పుడే న్యాయ ఆశయములు నెరవేరును. ఇదే విధముగా ఉపశాఖల పదవిదారులు కూడ తమ బాధ్యతలను నిర్వర్తించవలెను. ఉపశాఖలు కూడా అనగా అన్సార్, లజ్నా, ఖుద్దామ్ అందరు అన్ని విధాలా క్రియాశీలకం కావలెను. పరస్పరం సహకరించుకొన్నచో, అన్ని ఉపశాఖలు, జమాఅత్ వ్యవస్థ కూడ క్రియాశీలకం అయినచో జమాఅత్ ప్రగతి వేగం ఎన్నో రెట్లు పెరిగే అవకాశమున్నది.

ప్రతి పదవిదారుడు మరో విషయమును గుర్తుంచుకోవలెను. అనగా తన గురించి లేదా తనకు వ్యతిరేకంగా కూడా ఎవరైనా మాట్లాడినచో వినే స్థోమతి అతనిలో యుండవలెను. పదవిదారులలో అందరి కంటే ఎక్కువ సహనము యుండవలెను. మాట్లాడే వ్యక్తితో ప్రతీకారము తీసుకునే బదులు మొట్ట మొదట తమ సంస్కరణకు ప్రయత్నించవలెను. ఈ దుష్టత్వము నాలో యున్నదా లేదా అని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. న్యాయముగా వ్యవహరించుటకు ఈ విషయము కూడ చాలా ముఖ్యమైనది. జమాఅత్ సభ్యులు కూడ తమ దైవభీతి స్థాయిని పెంచుకోవాలని నేను చెప్పదలచితిని. పుణ్యము, దైవ భీతిలో సహకరించాలని వారికి కూడ ఆదేశము గలదు. జమాఅత్ సభ్యుల పుణ్యము, దైవభీతి ప్రామాణికము గొప్పగా యున్నచో పుణ్యము, దైవభీతిని అనుసరించే పదవిదారులు స్వయంగా లభింతురు. తనకు విధేయత పేరున అప్పగించబడిన ప్రతి పనిని జమాఅత్ ప్రతి సభ్యుడు తమ విధిని నిర్వర్తించవలెను. మీరు విధేయత వహించవలెనని జమాఅత్ ప్రతి సభ్యునికి తెలుపబడెను. మనము మన కర్తవ్యమును నిర్వర్తించవలెనను విషయమును తమ సంతానమునకు కూడ సూచించుము. సుఃఖ దుఃఖములలో, న్యాయము, అన్యాయము ప్రతి స్థితిలో విధేయత వహించవలెను.

మన ప్రతి కార్యము అల్లాహ్ తఆలా ప్రీతి కొరకే అగుగాక! అల్లాహ్ తఆలా పంపిన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రియుని జమాఅత్‌లో చేరు హక్కును మనము చెల్లించువారమగుదుము గాక! (ఆమీన్)

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.......................................................................

.......................................................................

.......................................................................